అనగా అనగా భారతదేశం—

అందులో వేదనపడగా పడగా 'ప్రమాద పట్టణం'. ప్రమాదపట్నం పారిశ్రామికంగా పెరుగుతోంది, అభివృద్ధిచెందుతోంది అన్నమాటకి నిదర్శనం వూళ్ళో పెరుగుతున్న ప్రమాదాలేకాకుండా ఊరికి ఆ చివర ఒక కాన్వెంటు కూడా వుంది. దానిలో చదువుకోసం వూరికి ఆ చివర అంటే సుమారు యిరవై కిలోమీటర్ల దూరంనించికూడా ఇంతింత వేరుశెనగ పలుకుల్లాంటి పసిపిల్లలు.... వసివాడని పసికూనలు వస్తారు.

తల్లివీపుమీద వాలి అమ్మబుగ్గమీది పుట్టుమచ్చ చూస్తూనో... తండ్రి బొజ్జ మీదకూర్చొని నాన్న ఛాతీమీద జుత్తు తోనో... మీసాలతోనో ఆడుకోవలసిన ఒకరోజు—

ఆ మహానగరంలో—

రోడ్డువారగా.... ఒకపాపనిల్చొని.. బిక్కమొహంతో అందరినీ చూస్తోంది.

పాప పేరు చిట్టి. వయసుఅయిదేళ్లు. నర్సరీలోచేరి ఆర్నెల్లు అవుతోంది.

ఇవాళ నగరానికి ఆ చివరన నిస్సహాయంగా చిక్కుకొని పోయింది. బిక్క మొహంతో నిస్సహాయంగా.... బెంగగా.. అందరినీ చూస్తోంది. చక్రాల్లా తిరుగుతున్న ఆ కళ్ళలో నీళ్ళుగిర్రున తిరుగుతున్నాయి. ఏడుపు పళ్ళబిగువున ఆపుకొంటోంది. వచ్చేపోయే బస్సులవైపు ఆశగా.... బెదురుగా చూస్తోంది.

ఆసలు ఈ పరిస్థితి రాకపోను! పొద్దున్న బడి సెలవుఅన్నారు. మధ్యాహ్నం పరీక్షవుంద్అన్నారు. కేవలం అట్ట... క్లిప్పు... పెన్సిలు మాత్రమే తెచ్చుకోమన్నారు. అంచేత రోజూ తెచ్చుకునే స్కూలు బాక్సు మోసుకురాలేదు. క్లిప్ కే తన బుల్లి పర్సు పెట్టుకొని తెచ్చుకొంది. అందులో

దానుపోను బస్సు డబ్బులు పెట్టుకుంది. ఒక పరీక్ష అయిపోయింది. ఇంటర్వెల్ లో ఎవరో ఆ పర్సు తీసేసారు. ఇంటర్వెల్ అయిన వెంటనే టీచర్ కిచెప్పింది. ఆసమయంలో టీచర్ ఎవరితోనో సుదీర్ఘసంభాషణలో వున్నారు. చిట్టి ఫిర్యాదువిని, మిగిలిన పిల్లలవైపు తిరిగి "ఎవరైనా తీస్తే యిచ్చెయ్యండర్రా" అని కేకవేసి మళ్ళా అటు తిరిగి మాటల్లో పడిపోయారు. పేరుపేరునా అందరి దగ్గరకివెళ్ళి అడిగింది చిట్టి. పిల్లలంతా తాము తియ్యలేదనే చెప్పారు.

## దసరా కథల పోటీలో రు. 700/- ప్రత్యేక బహుమతి పొందిన పది కథలలో మూడవది

# శివ్రాజు తోడు



స్కూలు టైము అయిపోయింది.

పిల్లలందరూ బిలబిల్లాడుతూ బయటకు వచ్చేస్తున్నారు. చిట్టి టీచరు కాళ్ళకి అడ్డంపడింది. టీచరుగారు యింటికి వెళ్ళిపోయే తొందర్లో వున్నారు. "రేపు చూద్దాంలే పిల్లా!" అన్నారు. అని యింకేమీ వినిపించుకోకుండా తొందర తొందరగా వెళ్ళిపోయారు.

మరొక పావుగంటలో స్కూలు ఆవరణ ఖాళీ అయిపోయింది. దిక్కుతోచని చిట్టి మాత్రం ఒక్కర్తే వుండిపోయింది.

ఎడారిలాంటి నిర్జన ప్రదేశంలో—

భయంకర నిశ్శబ్దం మధ్య—

చిట్టి ఒక్కర్తే దిక్కులుచూస్తూ నిల్చుండిపోయింది. ఒంటరితనం భయపెడుతోంది. క్రమేపీ భయం ఎక్కువైంది. చిగుల్లాగా గేటుబయటకొచ్చింది.

టౌన్లో ఏ స్నేహితురాలి యిల్లు ఆమెకి తెలియదు. పిల్లలందరూ వెళ్ళిపోయేలోగానే తను శేవీతోనో, రమతోనో వాళ్ళయింటికి వెళ్ళిపోయి వుంటే బాగుండేది అనుకొంది.

గేటుబయట మహా సందడిగావుంది. ఆ సందడి చూసిన చిట్టికి కొంత భయం తీరింది. రోడ్డువారగా నడుచుకొంటూ బస్టాపులోకి చేరింది.

అక్కడ నిలుచుని బిక్కమొహం వేసుకొని నిస్సహాయంగా...బెంగగా అందర్నీచూస్తోంది.

డబ్బులు ఎలా సంపాదించాలో తెలియదు కాని, బస్సు ఎక్కాలంటే మాత్రం డబ్బులివ్వాలని తెలుసును. ఆ జ్ఞానం ఆలోచనల కందిరీగలపుట్టని కదిలేపింది. నిమిషాలు గడుస్తున్నకొద్దీ భయం కూడా పెరగసాగింది.

బిక్కగా చూస్తూ...

బెంగగా ఆలోచిస్తూ...

బెదురుగా ఒదిగి ఒదిగి...

రాబోతున్న ఏడుపుని బలవంతాన దిగమింగుకొని...

"పైడితల్లమ్మని" "వెంకట్రవణమూర్తిని" తలుచుకొంటూ నిలుచుండిపోయింది.

అప్పటికి సంధ్య ఎదిగి...రాత్రి తొలిస్థాయికి చేరింది.

* * *

రాత్రి ఏడుగంటలయ్యింది. అప్పటికి చిట్టి యింటికి చేరవలసిన టైము దాటిపోయింది. ఇదుగో వచ్చేస్తుంది అదుగో వచ్చేస్తుంది అని ఎదురుతెన్నులు చూస్తున్న చిట్టి అమ్మకి ధైర్యం సన్నగిల్లి బెంగ మొదలయ్యింది. పని తోచటం లేదు. కాలు నిలవటంలేదు. ఏం చెయ్యాలో పాలు పోవటంలేదు. సమయానికి ఆయనకూడా యింట్లో లేరు.

తప్పిపోయిన పిల్లపిచ్చికకోసం వెతుక్కుపోయే తల్లిపిచ్చికలాగ, ఆవిడ వున్న మూడుగదులలోనూ పిచ్చిగా తిరిగి, తిరిగి చివరికి వంటింట్లోకేవచ్చి దేవుడి ఫోటోముందు నిలుచుంది. కళ్ళుమూసుకుని దండం పెట్టుకొంది. "నా చిట్టిని యింటికి క్షేమంగా చేర్చు వెంకటరమణమూర్తీ... తండ్రీ..." అని మూగగా ప్రార్థించింది.

బెంగగా వచ్చి వీధిగుమ్మంలో కూర్చొని అయిదేళ్ళ కూతురికోసం ఎదురుచూడసాగింది.

ఆవిడ స్మృతి పథంలో చిట్టి సీటుకోసం తాము పడ్డ బాధ సుళ్ళు తిరిగింది.

"అర కేజీలు....పావు కేజీలు....కేజీలు...." అంటూ... నర్సరీకి కూడా 'ఏ' నుంచి 'జడ్' వరకూ అక్షరాలు, కొన్ని ఎక్కాలు, ఇలాగే ఏవేవో కావాలన్నారు. పసిదానికి అన్నీ బుర్రలో కుక్కి నానా తంటాలు పడి సీటు సంపాదించేరు. అయితే ఏం లాభం? టౌనుకి దూరంగా పల్లెకాని పల్లెలో టౌనుకి యిటువైపు వీళ్ళు. ఇరవై కిలోమీటర్లు...అంటే ముప్పావుగంట - గంట బస్సు దూరంలో కాన్వెంటు. చూస్తూ చూస్తూ చంటిదాన్ని అంత దూరం పంపడవా? లేక యింటికి దగ్గరలోనే ఏ దుంపల బడిలోనో...చిన్న బడిలోనో.... పిల్లని పడెయ్యడమా అనే సందిగ్ధంలో పడ్డారు. చిట్టి భవిష్యత్తుకి బంగారుబాట వెయ్యాలని తాపత్రయం! మళ్ళీ అంత దూరమా అని కన్న హృదయం బెంగ!! తాపత్రయమే నెగ్గింది!!

ఆ రోజు మొదలు, ఈ రోజువరకు చిట్టిఉదయం ఎనిమిదింటికి పిడికెడు అన్నం తినేసి గడపదాటుతుంది. సాయంత్రం ఆరు–ఆరున్నర మధ్య, ఖాళీ కేరేజీలో...నీళ్ళు లేని సీసాతో...మొయ్యలేని బరువున్న పుస్తకాల బాక్సుతో...బండెడు హోమ్ వర్కుతో...వాడిన మొహంతో...ఆ చిన్నారి తన కళ్ళబడే వరకూ ఆ తల్లి గుండె బితుకు బితుకుమంటూనే వుంటుంది.

రోజులు గడిచాక ఆ భయం తీరి ధైర్యంరాలేదు కాని...భయం భయంగా బ్రతకటం మాత్రం అలవాటయిపోయింది.

గడియారం ఒక గంట కొట్టడం...పరాకుగా వున్న చిట్టి 'తల్లి' గుండె అదరడం...ఒకే సారి జరిగాయి.

* * *

తన ఎదురుగా ఆగిన బస్సును చూసింది చిట్టి. అది తనవూరు వెళ్లేదే. బస్సు దిగిన కండక్టరు దగ్గరకి వెళ్ళింది. డబ్బులు అతనికే యివ్వాలని తెలుసామెకు.

'ఏఁవండీ! మరేమొచ్చీ... నా పర్సుపోయిందండీ! మా వూరెళ్ళాకా రేప్పొద్దున్న మా అమ్మని అడిగి డబ్బులిచ్చేస్తాను... అందాకా బస్సెక్కించరూ?" దిగులుగా అడిగింది.

"రేప్పొద్దున్న డబ్బులుతెచ్చాకనే బస్సెక్కు!" కండక్టరు ఖచ్చితంగా చెప్పాడు.

కిసుక్కున నవ్వారు చుట్టుపక్కల పెద్దలు.

చిన్నపిల్లల్ని లక్ష్యపెట్టవలసిన బాధ్యత అతనికి లేదు. రద్దీ ఎక్కువగా వున్నప్పుడు డబ్బులు యివ్వకుండా దిగిపోయినవాళ్ళని అతను ఏఁవీ చెయ్యలేడు. కాని, నిజాయితీగా ముందేచెప్పిన చిట్టిలాంటివాళ్ళకి అతను సాయం చెయ్యడు.

మనుషులు వేరైనా వాళ్ళని భరిస్తున్న సంస్థ ఒక్కటే అని ఋజువుచేస్తూ మరొక మూడు బస్సులలో యిదే పరాభవం.

బెంగతోవున్న చిట్టికి ఒక ఆలోచన వచ్చింది. ఈసారి వచ్చిన బస్సులో ముందరే చెప్పి బతిమాలకుండా ఎక్కేసింది. బస్సు కదలగానే కొంత ధైర్యం చిక్కింది. తనని బస్సు ఎక్కించినందుకు మనసులోనే 'వెంకటరమణ మూర్తికి' 'పైడి తల్లమ్మకి' దండం పెట్టుకొంది.

'టికెట్' 'టికెట్' అనుకుంటూ కండక్టరు వచ్చాడు. చిట్టి చెప్పవలసింది చెప్పింది. గుడ్లు ఉరిమి విసుక్కున్నాడు కండక్టరు. అంతేకాదు ఆ అయిదేళ్ళ పసిదాన్ని మార్కెట్ బస్టాపులో దింపేస్తానన్నాడు. చుట్టూవున్న పెద్దలు పైకే నవ్వుతూ చోద్యం చూస్తున్నారు.

అన్నట్టుగానే రెక్కపట్టుకుని మార్కెట్ బస్టాపులో దింపేసాడు కండక్టరు.

ఇక ఏడుపు ఆపుకోలేకపోయింది ఆ పసిపాప.

* * *

చిట్టి 'తండ్రి' కి కొంపకు రాగానే విషయం తెలిసింది.

అంతే- పొద్దున్న నుంచి చాకిరీచేసిన అలసటని మరిచిపోయాడు. నాలుగు గంటల నుంచీ ఒక ఆట ఆడిస్తున్న ఆకలిని మరిచిపోయాడు. హుటాహుటిని బయలుదేరి రాత్రి ఎనిమిదిన్నర అవుతూ వుండే చిట్టి చదివే కాన్వెంట్ కి స్కూలు చేరాడు.

గేటుకి తాళం!

చుట్టూ చీకటి!!

అంతా నిర్మానుష్యం!!



అప్పుడేనా ?

"ఈ సంవత్సరం పెళ్ళిచేసుకుందామా, వచ్చేసంవత్సరం చేసుకుందామా?" అడిగింది కనకలక్ష్మి తన ప్రియుడ్ని.

"నా వన్నీ ఆదర్శభావాలు డియర్, పిల్లలు పుట్టాకనే పెళ్ళి చేసుకుందాం!" చెప్పాడుఅప్పారావు.

-ఎ. రవీంద్రకుమార్
విశాఖ

